నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం, 10 జూన్ 2025
8 పేజీలు



## విద్యా రంగంలో

# ఆదర్శవంతంగా ఏలూరు జిల్లా

- విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి - ఇది దేశానికి,రాష్ట్రానికి అవసరం
- షైనింగ్ స్టార్స్ ప్రారంభించిన జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్









**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రణాళిక బద్ధంగా విద్యారంగంలో వినూత్న మార్పులతో ఏలూరు జిల్లాను ఆదర్శవంతమైన జిల్లాగా నిలపాలని, అందుకు అనుగుణంగా సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి,జిల్లాఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమవారం వట్లూరులోని సర్.సిఆర్‌రెడ్డి ఇంజనీరింగు కాలేజీ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన షైనింగ్ స్టార్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా షైనింగ్ స్టార్ కార్యక్రమం ద్వారా ఏలూరు జిల్లాలోని 163ఉన్నత పాఠశాలవిద్యార్థులకు రూ.32,60,000,34 మందికి ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ 6.80 లక్షలు చెక్కులను, సర్టిఫికెట్లతో సత్కరించారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగిందని, తద్వారా 2025-26విద్యాసంవత్సరంలో ఖచ్చితంగా జిల్లాలో విద్యా రంగంలో మంచి మార్పును తీసుకురావాలన్నారు.2025-26 విద్యా సంవత్సరంలో విద్యారంగానికి రూ.31,805కోట్లు బడ్జెట్లో ప్రభుత్వం కేటాయింపులు చేసిందన్నారు. విద్య,వైద్యానికి ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపేట వేసిందన్నారు.విద్యారంగంలో ఎన్నోమార్పులు తీసుకొచ్చామని, విద్య ఒక్కటే అభివృద్ధికి మార్గమన్నారు. జిల్లాలో 2.78 లక్షలు విద్యార్థులు ఉండగా 1.30 లక్షల మంది మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని,ఈ సంఖ్యను మరింత పెంచేందుకు కృషిచేయాలన్నారు. జూన్ 12 వ తేదీ నుండి పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకంలో పౌష్టికాహారం అందించేందుకు విద్యార్థులకు సన్న బియ్యం ప్రవేశ పెడుతున్నామన్నారు. రాష్ట్రంలో 41 వేల పాఠశాలలకు,4 వేలు సంక్షేమ పాఠశాలలకు సన్న బియ్యం అందిస్తున్నామన్నారు.భవిష్యత్తులో విద్యపై ఇదే పట్టును కొనసాగిస్తూ ఐఏఎస్, ఐపిఎస్ వంటి ఉన్నత కొలువులకు ఎంపిక కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పిల్లల చదువులు

- తరువాయి 2లో..

## విధ్వంసం నుంచి అభివృద్ధి

## వైపు ఏపీ అడుగులు

- స్వర్ణాంధ్ర విజన్ కార్యాలయాలు వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** గత ఐదేళ్ల వైయస్సార్సీపి ప్రభుత్వం సాగించిన అరాచక పాలనలో జరిగిన విధ్వంసం నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా అడుగులు ముందుకు వేస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో స్వర్ణాంధ్ర విజన్ కార్యాలయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు,మంత్రులు,సహచర ఎంపీలతో పాటు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా 'పీ-4' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని,దాతల నుంచి కూడా చక్కటి స్పందన వస్తుందని ఎంపీ తెలిపారు.నిరుద్యోగ యువతకు

- తరువాయి 2లో..

## నరసాపురం పార్లమెంట్ అభివృద్ధికి

# చిత్తశుద్ధితో కృషి

- ఏడాది కాలంలో రహదారుల నిర్మాణం,అభివృద్ధికి భారీగా నిధులు
- విశాఖ స్టీల్‌కు ప్రత్యేక ప్యాకేజీ వల్ల మార్చి నెలలో రూ.17 కోట్ల లాభం
- కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ





**భీమవరం,మేజర్‌న్యూస్ :** జూలై నెలాఖరు నుండి మూడో బ్లాస్ట్ ఫర్నేస్ ప్రారంభం ఎంపీగా, కేంద్ర మంత్రిగా ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించిన నరసాపురం పార్లమెంట్ ప్రజలకు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ సభ్యునిగా పోటీ చేసిన సమయంలో 7అసెంబ్లీనియోజకవర్గ అభ్యర్థులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అందించిన సహకారంమరువలేనిదని

- తరువాయి 2లో..

## రేషన్ షాపు,పాఠశాలను

# తనిఖీ చేసిన మంత్రి మనోహర్

- రేషన్ డీలర్‌పై మంత్రి ఆగ్రహం - షాపునకు సున్నం వేయాలని సూచన
- 12 నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకంలో సన్నబియ్యంతో భోజనం





**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఖచ్చితమైన తూకంతో రేషన్ సరుకులు అందిస్తామని, ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. సోమవారం ఏలూరులోని షాపు నెం.74 చౌక ధరల దుకాణాన్ని, స్థానిక ఈదర సుబ్బమ్మ నగరపాలక ఉన్నత పాఠశాలను జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డితో కలిసి రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఒకవైపు రైతుబొమ్మతో పాఠశాలకు సరఫరాచేసిన 25 కేజీల కొత్త బియ్యం బస్తాలను, రాగిపిండి, బెల్లంపొడి ప్యాకెట్లను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త రేషన్ విధానం అమలుపై స్థానిక మహిళ డి.వెంకటలక్ష్మి తదితరుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా డీలర్ ఇచ్చేబియ్యం నాణ్యతపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు.చౌకదరల దుకాణాన్ని మంత్రితనిఖీ చేశారు.బయట డిస్ప్లే

- తరువాయి 2లో..

# కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు







### సింధూర్ మొక్క నాటిన కేంద్ర మంత్రి

**భీమవరం, మేజర్‌న్యూస్:**కేంద్ర మంత్రిగా భూపతిరాజు శ్రీనివాస వర్మ ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తి కావడంతో భీమవరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు.కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కు శుభాకాంక్షలు తెలిపేందుకు నరసాపురం పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పీఏసీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడినాయకర్,రాజ్యసభసభ్యులు పాకావెంకట సత్య నారాయణ,ఉండిఎమ్మెల్యే,డిప్యూటీస్పీకర్ కనుమూరు రఘురామకృష్ణం రాజు, ఆచంట ఎమ్మెల్యే మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు, ఏపీఐఐసీ చైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షులు మంతెన రామరాజు,బీజేపీరాష్ట్రప్రధానకార్యదర్శిగారపాటి సీతారామాంజ నేయ చౌదరి, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముళ్ళపూడి రేణుక తోపాటు పెద్ద సంఖ్యలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ నాగరాణి, భీమవరం డిఎస్పి జయసూర్య తోపాటు పలువురు పోలీస్ మరియు రెవెన్యూ సిబ్బంది కేంద్ర మంత్రి వర్మ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆపరేషన్ సింధూర్ విజయానికి ప్రతీకగా జిల్లా బిజెపి కార్యాలయం వద్ద సింధూర్ మొక్కను కేంద్ర మంత్రి వర్మ నాటారు.దేశ రక్షణ కోసం ప్రాణత్యాగాలు చేసిన వీరజవాన్లకు ఇది స్మరణార్థంగా అంకితం అని ఆయన అన్నారు. ఏడాది ప్రయాణంలో తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు శ్రీనివాస వర్మ తెలిపారు.

# పర్యాటక కేంద్రాల్లో యోగాపై అవగాహన

### - నేడు మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో యోగాంధ్ర కార్యక్రమం



**ఏలూరే,మేజర్‌న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ మంగళవారం జంగారెడ్డిగూడెం మండలం గురువాయిగూడెంలోని మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు మెరుగైన జీవన విధానం, ఆరోగ్య ప్రయోజనాల కోసం యోగా ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికి వివరించి యోగాసనాలపట్ల ఆసక్తి కల్పించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.జిల్లాలోని నాలుగు పర్యాటక ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణలో బాగంగా ఇప్పటికే ద్వారకాతిరుమల పుణ్యక్షేత్రంలో, పట్టిసీమలో నిర్వహించుకోవడం జరిగిందని,జూన్ 11వ తేదీన జంగారెడ్డిగూడెం గుర్వాయిగూడెంలోని మద్ది ఆంజనేయస్వామి దేవాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జూన్ 18వ తేదీన కామవరపుకోట మండలం జీలకర్రగూడెం, గుంటుపల్లి బౌద్ధరామాల వద్ద ఆయా తేదీల్లో ఉదయం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు యోగాసనాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు జిల్లాలో ఇంతవరకు 7,76,117 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు.

# నరసాపురం పార్లమెంట్ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి

మొదటిపేజి తరువాయి

గుర్తు చేసుకున్నారు. ఏడాది పాలనా కాలంలో ఏడుగురు ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.లోసరి- భీమవరం- పిప్పర రహదారి అభివృద్ధికి సిఆర్ఐఎఫ్ కింద 100 కోట్లు నిధులు మంజూరు, 15 సంవత్సరాల నుండి నిలిచిపోయిన ఎన్‌హెచ్ 165 ఫేజ్ 2 ఆకివీడు- దిగమర్రు రహదారి నిర్మాణ సమస్యను పరిష్కరించి ఎలైన్మెంట్ మార్పు చేసి రెండు లైన్ల రోడ్డు నిర్మాణాన్ని నాలుగు లైన్లుగా మార్చి కేంద్ర నుండి అనుమతులు సాధించామని అన్నారు. ఆరున్నర సంవత్సరాల క్రితం ఎన్‌హెచ్ 165 ఫేజ్ 1లో భూములు ఇచ్చిన రైతులకు అందవలసిన 25 కోట్ల రూపాయల నష్టపరిహారం అందక ఇబ్బంది పడుతున్న విషయం తన దృష్టికి రావడంతో వెంటనే నేషనల్ హైవే ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించానన్నారు. ఆరున్నర సంవత్సరాల కాలానికి వడ్డీతో సహా కలిపి వారి ఖాతాల్లో వేయడం జరిగిందన్నారు. నేషనల్ హైవే చరిత్రలో వడ్డీలతో సహా నష్ట పరిహారం చెల్లించడం ఇదే మొదటిసారి అన్నారు. తణుకు, తాడేపల్లిగూడెం,అత్తిలి,ఆచంట,భీమవరం, పాలకొల్లు నియోజకవర్గాల్లో డయాలసిస్ సెంటర్లఏర్పాటుపనులు ప్రారంభమయ్యాయి అని శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. నరసాపురం నియోజవర్గంలోని 8 పీహెచ్సీ సెంటర్లలో అత్యాధునిక వైద్య పరికరాలు ఏర్పాటు, భవనల మరమ్మతుల కోసం నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ విజ్ఞప్తి చేసిన ఒక్కరోజులోనే 80 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. నరసాపురం పార్లమెంట్ పరిధిలోని అన్ని స్మశాన వాటికలలో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసి పార్క్ మాదిరిగా అభివృద్ధి చేయడానికి తన ఎంపీ నిధుల కేటాయిస్తానని అవసరమైతే సిఎస్ఆర్ నిధులు కూడా కేటాయిస్తామన్నారు. ఉక్కు శాఖ సహాయ మంత్రిగా పని చేసే సమయంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ రూపంలో ఆంధ్ర ప్రజల రుణం తీర్చుకునే భాగ్యం కలిగిందన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్రత్యేక ప్యాకేజీ నిధులు ఇచ్చిన తరువాత రెండో బ్లాస్ట్ ఫర్నేస్ పనిచేయడం ప్రారంభించిందని దానివల్ల గత మార్చి నెలలో 17 కోట్ల రూపాయల లాభం వచ్చిందని, జూలై చివరి నాటికి మూడో బ్లాస్ట్ ఫర్నేస్ పనిచేయటం ప్రారంభిస్తామన్నారు. ప్రధాని మోదీ తనకు అప్పగించిన ఈశాన్యరాష్ట్రాల పర్యటనను సమర్థవంతంగా చేసినట్లు చెప్పారు. ఇప్పటికే 4రాష్ట్రాల్లో మూడేసి రోజుల చొప్పున పర్యటించి అక్కడి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయోలేదో తెలుసుకున్నామన్నారు. సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే ధ్యేయంగా 11సంవత్సరాల నుంచి దేశంలో జరుగుతున్న పరిపాలన మీద మోదీ సర్కారు తీసుకున్న 11రోజుల కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు వెల్లడించారు.అమరావతిపై అభ్యంతర వ్యాఖ్యలు చేయటాన్ని తీవ్రంగా ఖండించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ. అమరావతి పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజు క్యారెక్టర్ ఉన్న వ్యక్తి కాదని టీవీలలో పేపర్లో కనిపించటానికి అత్యుత్సాహంతో కొందరు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో పీఏసీ చైర్మన్ భీమవరం ఎమ్మెల్యే పులుపర్తి రామాంజనేయులు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగంలో ఆదర్శవంతంగా ఏలూరు జిల్లా

మొదటిపేజి తరువాయి

బడిబతుకులు మార్చే గుడి అని,ప్రతిభా వంతులైన విద్యార్థులకు సైనింగ్ స్టార్‌కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సన్మానించుకు నుట మంచి శుభపరిణామన్నారు. శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో ఒకపాఠశాలను దత్తత తీసుకుని 3 బస్సులతో రవాణా సౌకర్యంతోపాటు, అన్ని సౌకర్యాలు సమకూర్చి ఉత్తమపాఠశాలగా తీర్చిదిద్దుతామ న్నారు. ఇందుకు విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ వారిద్వారా అవసరమైన అనుమతులు ఇప్పించాలని కోరారు. జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ఎన్‌డిఏ ప్రభుత్వంలో విద్యకు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నదన్నారు. శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రినారా లోకేష్ మంచి ఆలోచనతో షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఏర్పాటు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ఈ సందర్భంగాఆప్కాబ్‌చైర్మన్ గన్ని వీరాంజనేయులు, విజయవాడ ఆర్.టి.సి. రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్, మాజీ శాసన సభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ, తదితరులుప్రసంగించారు.ఈసందర్భంగా వీరమ్మకుంటకు చెందిన కె.నిహారిక, ఆగిరిపల్లి మండలం సూరవరం కు చెందిన జనార్ధనరావు, రోహిత్, తదితర విద్యార్థినీ, విద్యార్థులు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు,మాట్లాడిన మాటలుఎంతో స్ఫూర్తినిచ్చాయని మంత్రి నాదెండ్ల మనోహర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్,జిల్లావిద్యాశాఖఅధికారి యం.వెంకట లక్ష్మమ్మ ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి టి.శేఖరుబాబు, సర్వశిక్ష అభియాన్ ఏపిసి పంకజ్ కుమార్,విద్యాశాఖ సహాయ సంచాలకులు యం.వెంకట ప్పయ్య, డిఎస్పీ బి.శ్రావణ్ కుమార్, విద్యాశాఖ అధికారులు ,దెందులూరు ఏయంసి చైర్మన్ గారపాటి రామసీత,వివిధ కళాశాలల ప్రిన్సిపాల్సు,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు ఏపీ అడుగులు

మొదటిపేజి తరువాయి

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసంరాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెస్ఎంలను ఏర్పాటు చేస్తుందని, చింతలపూడి నియోజక వర్గంలో ఇప్పటికేఎంఎస్ఎంఈ ఏర్పాటుకు శంకుస్థాపన చేయ టం కూడా జరిగిందని,అతి త్వరలో రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసేందు కు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ప్రసంగంలో వివరించారని ఎంపీ తెలిపారు.

## రేషన్ షాపు,పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి మనోహార్

మొదటిపేజి తరువాయి

బోర్డు ఏర్పాటు, ఇంటర్ నెట్ సౌకర్యం, సర్వర్ పనితీరును ఆడిగి తెలుసుకున్నారు. దుకాణంలో నిత్యావసరవస్తువుల నిల్వలను పరిశీలించారు.బోర్డుపై డీలర్‌కు సంబంధించిన నెంబర్లను ఎస్ఓపి ప్రకారం ప్రదర్శించకపోడటంపైడీలర్‌రాజులపాటి గంగాధరరావును మంత్రి నిలదీశారు.షాపును సున్నంవేసి మంచి వాతావరణంలో ఉంచవలసిన బాధ్యత ఉందని అలాఎందుకు చేయలేదని ప్రశ్నించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.65 సంవత్సరాలు దాటిన వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు సంబంధించి ఇంకాడోర్ డెలివరీ పూర్తిచేయకపోవడంపై మంత్రి డీలర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత రేషన్ షాపులను క్షేత్రస్థాయిలో పర్యటించి జవాబుదారీతనం పెంచాలని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. రేషన్ పంపిణీలో నిర్లక్ష్యానికి తావులేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతినెలా 5వ తేదీ లోపే నూటికి నూరుశాతంపంపిణీ చేయాలని స్పష్టంగాఆదేశించడం జరిగిందన్నారు. సన్నబియ్యంతో విద్యార్థులకు భోజనం అందించే ప్రక్రియను ఈనెల 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 41వేల ప్రభుత్వ పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టల్స్ లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే 25 కేజీల పరిణామం కలిగి క్యూఆర్ కోడ్ తో బియ్యం ప్యాకెట్లను పాఠశాలలకు సరఫరా చేయడం జరిగిందన్నారు.మంత్రి వెంట జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, విజయవాడ ఆర్.టి.సి. రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఎస్ఓ పి.శివరామమూర్తి, స్థానిక కూటమి నాయకులు నారా శేషు, తదితరులు ఉన్నారు.

# రద్దు చేసిన కార్మిక చట్టాలు పునరుద్ధరించాలి







**– ఎపిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన**

**ఏలూరు,మేజర్ న్యూస్:** కేంద్రం రద్దు చేసిన రెండు కార్మిక చట్టాలు పునరుద్ధ రించి కలం కార్మికులైన జర్నలిస్ట్ లకు న్యాయం చెయ్యాలని ఏపిడబ్ల్యూజె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె ఎస్ శంకర రావు డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఇక్కడ కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద ఎపి డబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జ లతో జర్నలిస్టలు నిరసన కార్యక్రమం చేపట్టారు.జిల్లా అధ్యక్షులు
ఎస్ డి జబీర్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనలో సంఘాలకు అతీతంగా పాత్రికేయులు, రైతు సంఘ ప్రతినిధులు పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్బంగా రద్దు చేసిన రెండు కార్మిక చట్టాలు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై వత్తిడి తెచ్చి పునరుద్దరణ అయ్యే టట్టు చూడాలని నినాదాలు చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికలు సమయంలో ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని కోరారు. పని చేసే జర్నలిస్టలు అందరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డు అక్రిటిడేషన్ ఇవ్వాలని, ప్రతి వారికి మూడు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చెయ్యాలని డిమాండ్ చేశారు.సీనియర్ పాత్రికే యులకు తమిళనాడు, కేరళ పంజాబ్ రాష్టాల్లో మాదిరి గా యాభై ఏళ్ళు దాటిన వారికి ప్రభుత్వం పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ నెల 11వ తేదీన మండల కేంద్రాల్లో ఎపి డబ్ల్యూ జెఎఫ్ తలపెట్టిన ధర్నా లో పాత్రికేయ సోదరులు అందరూ పాల్గొని అక్కడతహసీల్దార్లకు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం ఇవ్వాలని పేర్కొన్నారు.జిల్లా ఫెడరేషన్ కార్యదర్శి హరీష్ జర్నలిస్ట్ ల ఐక్యత గురించి మాట్లాడారు.సీనియర్ జర్నలిస్టు కె బాలశౌరి,ఎం. గంగ రాజు,జయరాం, హరీష్, దాసు, మిల్టన్, దొరబాబు, సన్నీ, బాబ్జి, అర్జున్, నవీన్, ప్రతాప్, సత్యనారాయణ, శ్రీనివాస్, సజ్జి, రమేష్, షాజహాన్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యల సాధన కొరకు ధర్నా




**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగానికి విత్తనాలు, ఎరువులు,రుణాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎస్ కే గౌస్ మాట్లాడుతూ రైతాంగానికి ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా ఎరువులు విత్తనాలు ఇవ్వాలని. ముంపు తో సంబంధం లేకుండా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కోరారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిరికొండ రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20 వేలు ఇస్తానని మాట తప్పారని రెండు సంవత్సరాల కలిపి మొత్తం 40 వేల రూపాయలు ఇవ్వాలని పట్టా కలిగి చనిపోయిన రైతు వారసులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయాలని, పోలవరం ముంపు పేరుతో వెబ్ ల్యాండ్ మూసివేసారని.ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాంబాబు, తిర్లాపురం సర్పంచ్ సోడే విజయ , ఎంపీటీసీ కరటం రత్తమ్మ, ఇందూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహనా ర్యాలీ



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు యోగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన ఆగిరిపల్లి గ్రామంలోసోమవారం యోగ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు యోగా వల్ల మన ఆరోగ్యం కలిగే లాభాలు,తదితర అంశాల పట్ల అవగాహన సదస్సు లో వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్,ఎంపీడీఓ భార్గవి,ఎస్ ఐ శుభ శేఖర్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, సర్పంచ్లు దొండపాటి ఏసు పాదం, ఆరేపల్లి శ్రీనివాసరావు,నలజాల హరిబాబు వీరాబత్తిని జోషి, ఏఎన్ ఎం లు,ఆషా వర్కర్స్, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీసిబ్బంది,పోలీస్ సిబ్బంది,కూటమి నాయకులు తదితరులు పాల్గన్నారు.

# పొన్నపల్లికి నివాళులర్పించిన వైయన్ కళాశాల యాజమాన్యం



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ వైఎన్ కళాశాల కోశాధికారి గా పనిచేసి మృతి చెందిన డా.పొన్నపల్లి రామకృష్ణా రావు కు కళాశాల యాజమాన్యం సంతాపం తెలిపింది. ఆయన అంతిమ సంస్కరణలు ఆదివారం నరసాపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాల లో పాలకవర్గం, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యక్షులు డా.చినమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ డా. రామకృష్ణా రావు కళాశాల పాలకవర్గం నందు చేరక ముందు నుండి కూడా ఆయన నాకు పరిచయమని, డాక్టర్గా నరసాపురం ప్రజలకు సుపరిచితులని,తరువాత కళాశాలకు ఉపాధ్యక్షులుగా, కోశాధికారిగా ఇంచుమించుగా 31 సంవత్సరాలు కళాశాలకు సేవలందించారని,ఆయన అన్నివిధాల కళాశాలకు అందించిన సహకారం మరువలేమని,అంతటి సున్నిత మనస్తత్వం, మంచి మనిషి మనకు దూరం కావడం మనకు తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతిని ప్రసాదించాలని కోరుతున్నానని అన్నారు. ఈ సంస్మరణ సభలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా అందే రామ సతీష్, గవర్నింగ్ బాడీ సభ్యులు చేగొండి సత్యనారాయణ మూర్తి, ఆర్.వి.సుబ్బారావు, డాక్టర్ వర్మ, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం,కె ఎస్వి రంగారావు,హెచ్ఆర్డి డైరెక్టర్ చినిమిల్లి శ్రీనివాస్,వరలక్ష్మీ, కళాశాల సూపరింటెండెంట్ తోట ఏడుకొండలు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సంతాపాన్ని తెలియచేశారు.

## షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపికైన విద్యార్థులు




**పోలవరం,మేజర్న్యూస్ :** పోలవరం మండలంలో కచేరి గ్రామంలో ఉన్న సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ నందు 2024-2025 సంవత్సరానికి గాను ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభకనబరిచి ఆరుగురు షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపికఅవ్వడం గర్వకారణం అని పోలవరంసెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు 'తెరిస్సా' తెలియజేశారు.ఏలూరుఅధికారులచేతుల మీదుగా అవార్డులు ప్రధానంజరుగుతుందని అన్నారు.585 మార్కులతో మండలంలో డి.మన్విత మొదటి ర్యాంకును తమ స్కూలు విద్యార్థి కైవసం చేసుకుందని అన్నారు. షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపికైన సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ ఆరుగురు విద్యార్థులు ఏలూరులో వుకలెక్టర్,జాయింట్ కలెక్టర్, ఎస్పీ,మంత్రి నాదెండ్ల మనోహర్ చేతులు మీదుగా అవార్డులు తీసుకోవడం జరిగింది.


## మావోయిస్టు నేత సుధాకర్కు నివాళు లర్పించిన సిపిఐ నేతలు



**పెదపాడు,మేజర్న్యూస్:** మావోయిస్టు కీలక నేత తెంటు వెంకటలక్ష్మి నరసింహ చలం అలియాస్ సుధాకర్ అలియాస్ రామరాజు మృతికి సిపిఐ జిల్లా సమితి కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, బికేయంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు తీవ్ర సంతాపాన్ని తెలిపారు. ఛత్తీస్ గడ్ ఎన్కౌంటర్లో మృతి చెందిన పెదపాడు మండలం సత్యవోలు గ్రామానికి చెందిన తెంటు సుధాకర్ మృత దేహం సత్యవోలు తీసుకొచ్చారని తెలియగానే సిపిఐ నాయకులు సోమవారం ఉదయం ఆయన అన్న ఇంటికి వెళ్లారు. అప్పటికే సుధాకర్ దహన సంస్కారాలు పూర్తికాపడ్డాయి. సుధాకర్ చిత్రపటానికి కృష్ణ చైతన్య, వెంకటేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. సుధాకర్ అన్నని వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. సుధాకర్ మృతికి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సత్యవోలు వెళ్లిన వారిలో ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు చేనేత కార్మిక సంఘం నాయకులు యర్రా వెంకటేశ్వర్లు ఉన్నారు.

## దాతల సహకారంతో ఇరువురికి కృత్రిమ కాళ్ళ అమరిక

**– హీల్ సంస్థ ఫెసిలిటీస్ డైరెక్టర్ భాస్కర్ వెల్లడి**



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండలంలోని తోటపల్లి గ్రామంలో గల హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో బొబ్బ మంజుల (యూ.ఎస్.ఎ) ఆర్థిక సహాయముతో కర్నూలు కు చెందిన సి.మేఘన, నూజివీడు కు చెందిన షేక్ సుభాని లకు విశ్రాంత ఆర్ అండ్ బి ఇంజినీర్ తాతినేని జితేంద్ర నాథ్, స్వర్ణ కుమారి చే కృత్రిమ కాళ్ళను అమర్చినట్లు హీల్ సంస్థ ఫెసిలిటీస్ డైరెక్టర్ టి భాస్కర్ తెలిపారు.ఈ సందర్భముగా భాస్కర్ మాట్లాడుతూ హీల్ కృత్రిమ అవయవ కేంద్రం ద్వారా ఇప్పటి వరకు 709 మందికి కృత్రిమ కాళ్ళు అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హీల్ సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, కృత్రిమ అవయవకేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నివేదిత విద్యాలయం ఏర్పాటు అభినందనీయం





**– స్వామి వివేకానంద సేవా సమితికి జిల్లా కలెక్టర్ ప్రశంసలు**

**కాళ్ళమేజర్‌న్యూస్:** కాళ్ల మండలం పెద్దఆమిరంలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మించిన నివేదిత విద్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోమవారం జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం నివేదిత విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, గుంటూరు శారద మఠం అధ్యక్షురాలు ప్రవాజిక భవాణి ప్రాణమాతాజీ చేతులు మీదుగా చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. తరగతి గదులలో కల్పించిన మౌలిక వసతులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, కొద్ది సమయం తరగతి గదిలో బెంచి పై కూర్చుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భావితరాలకు విద్యతో పాటు విలువలతో కూడిన మన సంస్కృతి, సాంప్రదాయాలను నేర్పి ఉత్తములుగా తీర్చిదిద్దటమే లక్ష్యంతో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో పేద బాలికలకు ఉచితవిద్యాలయాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. జిల్లాలో వివేకానంద సేవాసమితి మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. గుంటూరు శారద మఠం అధ్యక్షురాలు ప్రవాజిక భవాణి ప్రాణమాతాజీ మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఎల్‌కెజి నుండి 7వ తరగతి వరకు పేద బాలికలకు మాత్రమే విద్యను అందించడం జరుగుతుందన్నారు. సుమారు 770 మంది బాలికలకు ప్రవేశం కల్పించనునట్లు తెలిపారు. తెలుగుతో పాటుగా ఇంగ్లీష్ మీడియంలో కూడా ప్రత్యేక శిక్షణ ఉంటుందని అన్నారు.
అనంతరం నివేదిత విద్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ప్రవాజిక భవాణి ప్రాణమాతాజీ చేతుల మీదుగా స్కూల్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రవాజిక త్యాగ మాతాజీ, త్యాగానిష్ట దివ్యఆత్మ ప్రాణమాతాజీ, తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షురాలు గంగవరం శ్రీదేవి, రామకృష్ణ శారదా మిషన్ సభ్యులు డాక్టర్ లింగారెడ్డి ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి : ఆర్డిఓ దాసిరాజు



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వస్తున్న అర్జీలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పరిష్కరించాలని ఆర్డీవోదాసిరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని డివిజన్లోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి పలుఅర్జీలను స్వీకరించారు. మండలంలోని సరిపల్లి గ్రామం గరువు ప్రాంతంలో 30 ఏళ్లుగా నివాసంఉంటున్న వారిని తొలగించేం దుకు కొంతమంది కుట్ర చేస్తున్నారని ఆ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. బండి దారి పోరంబోకులో స్థిరని వాసాలు ఏర్పరచుకొని ఇంటి పన్నులు,కరెంటు బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెగ్యులరైజేషన్ స్కీం 2025, జీవో నెంబర్ 30 ప్రకారం బండి దారి పోరంబోకు 150 గజాలు నివాసం ఏర్పరచుకున్న వారికి ఇచ్చే ఏర్పాట్లు చేస్తుందని ఈలోపు కొంతమంది ఈ పేదలను భయపెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల స్థలాలు ఇచ్చిన సందర్భంలో ఇక్కడే నివాసం ఉన్నామని, ఇళ్ల స్థలాలు కూడా తీసుకోలేదని,మేమంతా ఎస్సీమాల సామాజిక వర్గానికి చెందినవారుమని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మేము నివాసం ఉంటున్న ప్రాంతాన్ని ఇళ్ల పట్టాలుగా ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గమిడి మధుబాబు, జల్లి రాజబాబు, గోగులు, జల్లి శాంత కుమారి, జల్లి లక్ష్మీకాంతం, మోకా రాజ్యలక్ష్మి, జల్లి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్య ఏపీ ఈ-సెట్ ర్యాంకర్స్‌ను అభినందించిన విప్ నాయకర్



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** ఆదివారం విడుదలైన ఏపీఈ ఏపి సెట్ – 2025 ఫలితాలలో పట్టణానికి చెందిన శ్రీ సూర్య జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. వి.కుసుమ వల్లి 2587,సిహెచ్ ఉష్శ్రీ 3411, పి.ముఖేష్ 6241 ర్యాంకులతోపాటు 15వేల లోపు 17 అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఫలితాలలో సంచలనం సృష్టించారు. వీరిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ సోమవారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో నాయకర్ మాట్లాడుతూ" బీటెక్ తర్వాత ఎంటెక్ పిహెచ్డి గేట్ వంటి ఉన్నత కోర్సులను కూడా అభ్యసించి సైంటిస్టులుగా స్థిరపడి దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, పుష్పగుచ్చలతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థలకార్యదర్శి ఘంటసాల బ్రహ్మాజీని వారి అధ్యాపక బృందాన్ని నాయకర్‌అభినందించారు. ఇదే వేదిక పై 2025 పదో తరగతి ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిభా పురస్కారం గెల్చుకున్న శ్రీసూర్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని ద్వారఅమృతమణిని పుష్పగుచ్చంతో బొమ్మిడి నాయకర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వలవల నాని, అధ్యాపకులు డాక్టర్ ఏఆర్‌యస్ కుమార్,బి.రామచంద్ర రెడ్డి, డాక్టర్ ఫాజల్, డాక్టర్ కె.జానకిరామ్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ యు.లక్ష్మీ కాంత్,డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పి.పుల్లారావు,డిగ్రీ అకడమిక్ ప్రిన్సిపల్ టి. కృష్ణ గుప్తా,సిహెచ్ కరుణ కుమార్, కె.వేణుగోపాల్, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, పి.ఎల్. వెంకటేష్, జాస్తి సుబ్బారావు ఆఫీస్ సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# కేంద్ర మంత్రి వర్మకు 'దేశం' నేతల శుభాకాంక్షలు



**భీమవరం/నరసాపురం, మేజర్‌న్యూస్ :** కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మని నరసాపురం తెలుగు దేశం పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం భీమవరంలోని మంత్రి నివాసంలో కలసి ఎంపీ అయ్యి ఏడాది పూర్తి అయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య చైర్మన్‌కొల్లు పెద్దిరాజు,తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు,మండల టిడిపి అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు,పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమణి హేమంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నరసాపురంలో యోగా అవగాహన ర్యాలీ




**నర్సాపురం, మేజర్ న్యూస్ :** బస్టాండ్ సెంటర్ నుండి శివాలయం సెంటర్ గాంధీ విగ్రహం వరకు యోగా అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య మాట్లాడుతూ యోగా వల్ల కలిగే ప్రయోజనాలు మరింతగా నమోదు అవుతున్నాయి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ చేసిన అధ్యయనాలు యోగా సమతుల్యతను కాపాడటంలో సహాయపడుతుందని,మానసికక్షోభనుతగ్గించగలదని అధ్యయనాలు కనుగొన్నాయన్నారు. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ డేటా ప్రకారం, యోగాను అభ్యసించే అమెరికన్ల శాతం 2002లో 5 శాతం నుండి 2022లో 16 శాతానికి పెరిగింది అన్నారు. యోగా వల్ల మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సు, మానసిక స్పష్టత మెరుగుపడతాయని ఒత్తిడిని తగ్గించి జీవితసవాళ్లు సులభంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. మే 21నుండిజూన్ 21వరకు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ గురువులు వియస్‌పికేశాస్త్రి, మెడికల్ ఆఫీసర్ యన్.గంగారావు మునిసిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

# చిట్టవరంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలం లోని చిట్టవరం గ్రామ పరిధిలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్టేరు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఆనంద్ రైతులకు ఖరీఫ్ పంట సన్నాహం గురించి పలు సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం కె వి కే ఉండి ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ బిందు ప్రవీణ మాట్లాడుతూ ఉద్యానవన పంటలు వాటి ప్రాముఖ్యత కేంద్ర ప్రభుత్వం నుంచి రైతులకు అందజేయబడుతున్న రాయితీలు తదితర అంశాల గురించి వివరించారు. తాడేపల్లిగూడెం ఆయిల్ ఫామ్ పరిశోధనా కేంద్రం నుంచి విచ్చేసిన డాక్టర్ మనోరమ మాట్లాడుతూ క్రాఫ్ట్ డైవర్సిటీ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమారి మాట్లాడుతూ రైతులందరూ శాస్త్ర యుక్తమైన అవగాహన పెంచుకొని లాభసాటిగా వ్యవసాయం ఉద్యానవనం,పశు సంపదను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో ఎం శామ్యూల్ జాన్సన్, గ్రామ సర్పంచ్ తాడి లక్ష్మణరావు, ప్రకృతి వ్యవసాయ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా సుమ గంధాలు వెదజల్లుతున్న బొర్రంపాలెం జిఎన్ఆర్ స్కూల్







**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్** : విద్యార్థుల భవిష్యత్తును చీకటి నుండి వెలుగులోకి తీసుకురావాలనేఉద్దేశంతో,గ్రామీణప్రాంతంలోని విద్యార్థులకు పట్టణ, నగర స్థాయిలో,ఉత్తమ విద్యాఅంశాలు బోధించాలనే సదుద్దేశంతో, పిన్న వయసు నుండే విజ్ఞానంతో పాటు నైతిక విలువలు, దేశభక్తి తదితర విలువలతో కూడిన విద్యను అందించాలనే ఆశయంతో టి.నరసాపురం మండలంలోని బొర్రంపాలెం గ్రామంలో 2012లో 60మంది విద్యార్థులతో ఘంటా వెంకట శ్రీను చైర్మన్, కరస్పాండెంట్ గా జిఎన్ఆర్ విద్యాసంస్థను నెలకొల్పారు. ఈ సంస్థ 'వటుదింతై' అన్న చందంగా అభివృద్ధి చెంది గత ఏడాదికి 700 మంది విద్యార్థులతో అగ్రస్థాయిలో విలసిల్లుతోంది. పాఠశాల ఏర్పాటు చేస్తే కొన్ని తరాలు గుర్తుండాలనే సంకల్పంతో టీ నర్సాపురం మండలంలోని బొర్రంపాలెంలో జిఎన్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జిఎన్ఆర్ ఇంగ్లీష్ మీడియంహై స్కూల్‌ను ప్రారంభించామని చైర్మన్, కరస్పాండెంట్ ఘంటా శ్రీను 'సూర్య' ప్రతినిధికి వివరించారు. ప్రతి తరగతిలో పరిమితంగా30మందివిద్యార్థులకుబోధన నిర్వహిస్తున్నారు చిన్నారులు మాటలు నేర్చుకునే వయస్సు నుండే భాషపై పట్టును సాధించేల శిక్షణ ఇస్తున్నారు.నర్సరీ , ఎల్ కేజీ సెక్షన్ విద్యార్థులకు ప్లే వే మెథడ్ ద్వారా విద్యా బోధన నిర్వహిస్తున్నారు.1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యపై ఆసక్తిని కలిగించేలా జిఎన్ఆర్ విద్యాసంస్థలో ప్రత్యేకమైనబోధన చేస్తున్నారు.1వ తరగతి నుండే కంప్యూటర్ శిక్షణ,విద్యార్థులకు ఎల్ఇడి టీవీల ద్వారా విద్యాభోదన చేస్తున్నారు. అందరి విద్యార్థులకు అర్థమయ్యే లాగా తయారు చేయబడిన కాన్సెప్ట్ ఓరియంటెడ్ సిలబస్ తోపాటు విద్యార్థులకు శాస్త్రీయంగా చేతి వ్రాతను అభివృద్ధి పరిచి వారికి రీడింగ్, రైటింగ్ స్కిల్స్‌నందు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. విద్యతో పాటు (సాండ్‌ప్లే ,రైమ్స్) నాటికలు, నృత్యం (డ్యాన్స్), క్విజ్ పోటీలు ప్రణాళికా బద్ధంగా నేర్పుతున్నట్టు కరస్పాండెంట్ వెంకట శ్రీను వెల్లడించారు .హైస్కూల్‌బోధనలోవిలక్షణ శైలిప్రశాంతమైన వాతావరణంలో నూతన భవనం,విశాలమైన గదులు ఆటస్థలం సౌకర్యంతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు.ఇంగ్లీష్ మీడియం విద్యారంగంలో అపార అనుభవం గల ఉపాధ్యాయులచే విద్యాభోదన చేస్తున్నామన్నారు.6వ తరగతి నుండే ఐఐటీ,నీట్ లకు సంసిద్ధం చేస్తూ ఆబ్జెక్టివ్ టైప్‌లో ప్రతి నెల పరీక్షలు నిర్వహించడం,సిసి కెమేరాల పర్యవేక్షణలో తరగతుల నిర్వహణ,ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా విద్యార్థుల హాజరు, మార్కుల జాబితా,ఎస్ఎంఎస్‌ల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రులకుసెల్‌కి సమాచారం పంపడం జరుగుతోందని వివరించారు.శాస్త్రీయంగా రూపొందిచబడిన విద్యా విధానం,ఇంగ్లీష్ లో పూర్తిపట్టు సాధించేందుకు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించడం,స్లిప్ టెస్టు, వీక్లీ టెస్టు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం,మెరిట్ స్టూడెంట్స్ కు ప్రత్యేక శిక్షణ,విద్యార్థులలో పరిశీలనా శక్తి, ప్రదర్శనా నైపుణ్యాలు మెరుగయ్యేలా రోజు వారీ ఎసైన్మెంట్స్ చేస్తున్నామని ఘంటా వెంకట శ్రీను చైర్మన్, కరస్పాండెంట్ వివరించారు. జిఎన్ఆర్‌స్కూల్‌వివరాలకు 9603929514, 9010871514 సంప్రదించవచ్చని, విద్యార్థులకుస్కూలు బస్సు సౌకర్యం కలదని కేరళ టీచర్ల చే ప్రత్యేక భోధన చేస్తున్నామని వివరించారు.

# విద్యార్థిని ప్రతిభ గుర్తించిన ప్రభుత్వం



**కైకలూరు,మేజర్‌న్యూస్** : విద్యార్థులు ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైన కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని. ఎస్ఎస్‌సి -2025 పరీక్ష ఫలితాల్లో కలిదిండి మండలంలో అత్యధిక ఫలితాలను,నూటికి నూరు శాతం ఫలితాలను సాధించిన కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌కు చెందిన జి.రేష్మిక =574 కు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు ఏలూరు డాక్టర్ సి.ఆర్. రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో షైనింగ్ స్టార్ అవార్డును రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కన్స్యూమర్ అఫైర్స్ మంత్రి నాదేండ్ల మనోహర్ చే ప్రశంస పురస్కారం,20వేల రూపాయల క్యాష్ ప్రైస్ ను అందుకోవటం జరిగినది, ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మరియు జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ సాన.వెంకట రామారావు, సానా మీనా సరస్వతి ,ప్రెసిడెంట్ కోన కేశవ రావు,ప్రిన్సిపల్ కొండేటి జయ పాండురంగరావు, రేష్మికు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# యోగాతో మానసిక ప్రశాంతత

**- ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**




**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్** : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జీలుగుమిల్లి మండల కేంద్రంలోనిసోమవారం'యోగాంధ్ర'ర్యాలీనిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. జీలుగుమిల్లి జగదాంబ సెంటర్ నుండితాసిల్దార్ కార్యాలయం వరకు యోగాకు సంబందించిన స్లోగన్లతో ర్యాలీసాగింది.ఈ ర్యాలీ కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్థానికులు మండలఅధికారులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి యోగా పై అవగాహనా కోసం రాష్ట్ర ప్రభుత్వం నెల రోజులు కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యేచిర్రి బాలరాజు అన్నారు.నేటి మానవాళికి యోగా చాలా ముఖ్యమని యోగా చేయటం వలన మానవ శరీరం లో అన్ని అవయవాలు సమృద్ధిగా పనిచేస్తాయని దీనితో మనిషి ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించడం తో పాటు మానసిక ప్రశాంతత కలిగి ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి రాము,సర్పంచ్ చిర్రి జగదాంబ,ఎంపిపికొర్సా పోశమ్మ, తాటియాకులగూడెం సర్పంచ్ వనమా రాంబాబు,అంకంపాలెం ఎంపిటిసినాలి శ్రీను,కూటమి నాయకులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కొప్పుల సత్యనారాయణ గంధం వెంకటేశ్వరరావు, అధికారులు తహసీల్దార్ ఉదయ్ నాయక్,ఎంపిడివో నిఖిల్,సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వెంకటేశవరావు, కార్యదర్శి అశోక్‌పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిరంతర శ్రామికుడు బొలిశెట్టి

**- జనసేనపార్టీ యువ నాయకులు రాజేష్**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్** : తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధికి రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ నిరంతరం శ్రామికుల వలె పనిచేస్తున్నారని జనసేన పార్టీ యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ స్పష్టం చేశారు. తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో జరుగుతున్న దాతల విరాళాలతో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను జనసేన పార్టీ యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సువిసాలమైన హైస్కూల్ గ్రౌండ్ ను నియోజకవర్గ ప్రజలకు ఏ విధంగా వినియోగించాలన్న కృతనిశ్చయంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని ఆయన అన్నారు. దాతల సహాయ సహకారాలతో జరుగుతున్న అభివృద్ధి పనులైన వాకింగ్ ట్రాక్, వాలీబాల్, కబాడీ, షటిల్ కోర్ట్, లాంగ్ జంప్, ఫుట్బాల్, ఆర్. ఓ ప్లాంట్, కళాకారులకు స్టేజి రెండు రూములు, మరిన్ని అభివృద్ధి పనులు ఎన్.వి సత్యనారాయణ ఆధ్వర్యంలోజరుగుతున్నఅభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గ అభివృద్ధికి, తరతరాలకు ఉపయోగపడే పనులను చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్ వి సత్యనారాయణ, నీలపాల దినేష్ యాదవ్, గొర్ల మహారాజు, సుంకర గంగాధర్, శిల సత్తిబాబు, శివ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## భూదేవిపేట విద్యార్థిని భవన శరణ్యకు అవార్డు



**వేలేరుపాడు,మేజర్ న్యూస్** : మండల స్థాయిలో 2024,25 టెన్త్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన భూదేవిపేట గ్రామానికి చెందిన విద్యార్థినీ కర్నాటి భవన శరణ్యకుపౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌చే 20వేల రూపాయల చెక్కు,మెడల్ అవార్డు అందుకున్నారు.ఏలూరు కలక్టరేట్‌లో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి సమక్షంలో పదవతరగతిలో 500 మార్కులు పై బడి సాధించిన భవనశరణ్యకు ఈమెడల్ అందజేశారు.ఈ సందర్భంగా తల్లితండ్రులు కర్నాటి రామకృష్ణ,సునీతలు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి,కలెక్టరుకు కృతజ్ఞతలు తెలియ జేశారు.కాగా మెడల్ అందుకున్న విద్యార్థినీ వేలేరుపాడు ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి మెడల్ సాధించారు.

# జాతీయ ఉపకార వేతనానికి విద్యార్థి మడకం కృష్ణ ఎంపిక



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్** : జాతీయ ఉపకార వేతనానికి మడకం కృష్ణ అనే విద్యార్థి ఎంపికయైనట్లు పాఠశాల ప్రధానపాధ్యాయులు ఎస్.రామారావు తెలిపారు. మండలంలోనిరెడ్డి గణపవరం జిల్లా పరిషత్ హై స్కూల్లో సోమవారం అయన విలేకర్లుతో మాట్లాడుతూ తమ పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న మడకం కృష్ణ ఇటీవల నిర్వహించిన ఎన్. ఎం. ఎం. ఎస్ ప్రతిభ పరీక్షలకు హాజరైనట్లు అయన చెప్పారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉపకారవేతనానికి ఎంపికైనట్లు తెలియజేసారు. మడకం కృష్ణ కు ప్రతి యేటా రూ. 12000 చొప్పున నాలుగు సంవత్సరాలు స్కాలర్ షిప్ వస్తుందని అయన పేర్కొన్నారు.

తన తండ్రి నాగేశ్వరావు కష్ట పడటం చూసి తాను ఎలాగైనా స్కాలర్ షిప్ కి అర్హత సాధించాలనే తపనతో కష్టపడి చదివినట్లు రామారావు తెలిపారు. విద్యార్థి చూపించిన ఆసక్తికి ఫలితం దక్కిందన్నారు. విద్యార్థి కృష్ణని విద్యార్థికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. రామారావు, గ్రామస్తులు అభినందించారు.

# వృద్ధులకు,నిరాశ్రయుల భోజన వసతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి






**– ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్**

**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు స్థానిక పత్తేబాద్ లోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని సందర్శించారు.ఏలూరు పరిధిలోని వసతి గృహాలను తరచూ సందర్శించి అందులోని వృద్ధులకు,నిరాశ్రయులు అందిస్తున్న వసతులుపైన పర్యవేక్షించి విధిగా రిపోర్టును రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థకు సమర్పించాల్సి ఉందని అందులో భాగంగా సందర్శించడం జరిగిందని తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతి గృహ నిర్వాహకులు వసతి గృహంలో ఉంటున్న మహిళలకు, వృద్ధులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని, వైద్య సదుపాయల విషయములో తక్షణం తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు.అవసరమైన పక్షంలో పారా లీగల్ వాలంటీరు ద్వారా సహాయాన్ని అందిస్తామనిఈసౌకర్యాన్నినిర్వాహకులు ఉపయోగించుకోవచ్చని సూచించారు.పరిసరాల పరిశుభ్రత,మురుగు కాల్వల క్లీనింగు విషయంలో సంబంధిత అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది జి.వి.భాస్కర్,వసతి గృహ నిర్వాహకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్



**ఏలూరు,మేజర్‌న్యూస్:**ఏలూరు జిల్లా కలెక్టరేట్లోని ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసినజిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ఆఫీస్ ని సోమవారం జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్-2047 యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లా, నియోజకవర్గాల విజన్ డాక్యుమెంట్లు రూపొందించడం జరిగిందని, జిల్లాలో, నియోజకవర్గాల స్థాయిలో విజన్ ఏక్షన్‌ప్లాన్ యూనిట్ కార్యాలయాలు ఏర్పాటుచేయడం గొప్ప విషయమన్నారు. యూనిట్ కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే తో పాటు, జిల్లా స్థాయి అధికారి నోడల్ అధికారిగా ఉంటారని, ఎమ్మెల్సీ, విద్యావేత్త, సంబంధిత టీం సభ్యులు 5గురు మొత్తం 9 మంది ఉంటారన్నారు. పేదరిక నిర్మూలన, యువతకు ఉద్యోగ అవకాశాలుతోపాటు 15 శాతం వృద్ధిరేటు సాధించే దిశగా నియోజకవర్గంలో అందుబాటులో ఉన్న వనరులు,అవకాశాలతో నియోజకవర్గ అభివృద్ధికి విజన్ ప్లాన్ అమలును చేస్తారన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, సిపిఒ వాసుదేవరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి



**పెదపాడు,మేజర్ న్యూస్:** వేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడటంతో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన సోమవారం పెదపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. విజయవాడ - ఏలూరు జాతీయ రహదారిలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న యువకుడు హనుమాన్ జంక్షన్ సమీపానికి చేరుకునేసరికి ఒక్కసారిగా ద్విచక్ర వాహనంతో రోడ్డుపై బోల్తాపడ్డాడు. అతను ఘటన స్థలంలోనే మృతి చెందాడు. పెదపాడు పోలీసులు ఘటన స్థలానికివెళ్లి దార్యప్తు ప్రారంభించారు.

# ఆయిల్ పామ్ రైతుల ధర్నా

**– పామాయిల్ పై దిగుమతి సుంకం 50శాతం కు పెంచాలి**
**– పెదవేగిలో నూతన ఆయిల్ ఫెడ్ కర్మాగారం నిర్మాణం చేయాలి.**




**ఏలూరు,మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ముడి పామాయిల్ పై దిగుమతి సుంకాన్ని 27.5శాతం నుండి 16.5శాతం కు తగ్గించడం వలన ఆయిల్ పామ్ గెలల ధర పడిపోయి నష్టపోతున్నామంటూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం- ఆంధ్రప్రదేశ్ ఆయిల్ పామ్ రైతుల సంఘం ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ముందు ఆయిల్ పామ్ రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు.పామాయిల్ దిగుమతి సుంకం 50శాతం కు పెంచాలని, ఆయిల్ పామ్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ నినాదాలు చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గత 31న పిడుగు లాంటి కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వలన ఒక్కసారిగా ఆయిల్ పామ్ రైతులు కుదేలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ముందు పామాయిల్ దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సుంకాలు ఎత్తివేయడంతో ఆయిల్ పామ్ గెలల ధరలు భారీగా పడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు.ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా సహాయ కార్యదర్శి సిరిబత్తుల సీతారామయ్య,ఆయిల్ పామ్ రైతుల సంఘం నాయకులు గంటా పాపారావు, దాసరి జానకిరామరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏకైక ఆయిల్ ఫెడ్ కర్మాగారం పెదవేగిలోనే ఉందన్నారు. ధర్నా అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావుకు ఆయిల్ పామ్ రైతులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్నంగి సుబ్బారెడ్డి, కోనేరు సతీష్ బాబు, ఎ.శ్రీనివాసరావు, గుడిబండి వీరారెడ్డి, మొరంపూడి సుబ్రహ్మణ్యం, కమ్మ కోటేశ్వరరావు, పసుమర్తి రఘురాం, కట్టం నాగేశ్వరరావు, కొడాలి నాగేశ్వరరావు, ఈడుపుగంటి శేషగిరి,కె. నాగ విజయకుమార్, బి.గోవర్ధన రావు, నీలం మల్లికార్జునరావు వివిధ మండలాల నుండి వచ్చిన ఆయిల్ పామ్ రైతులు పాల్గొన్నారు.

## శరీర ధృఢత్వానికి యోగ ఎంతగానో దోహదం






**ఇరగవరం మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం నందు ఈ నెల 21వ యోగాంధ్ర మాస్ ర్యాలీ నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. శ్రీనివాస్ చెప్పారు. దీనిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ మాట్లాడుతూ శరీర ధృఢత్వానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతిఒక్కరు యోగపై అవగాహనా కలిగివుండలని అన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి మనిషికి శారీరక శ్రమ అవసరమని చెప్పారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాయని వివరించారు.అన్ని స్థాయిల అధికారులు ప్రతి గ్రామంలో యోగ వలన ప్రయోజనాలు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని కోరారు.కార్యక్రమంలో కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మండల, గ్రామస్థాయి అధికారులు, ఉపాధిహామి సిబ్బంది, ఉపాధిహామి కూలీలు పాల్గొన్నారు.

## రుస్తుంబాద మురుగు కాలవ ఆక్రమణలు తొలగించాలి : కేంద్ర మంత్రికి వినతి



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని రుస్తుంబాధ పంచాయతీ లో గల మురుగు కాలువ గట్టు ఆక్రమణలకు గురైందని వాటిని తొలగించి రైతులకు న్యాయం చేయాలని వైయస్ పాలెం మాజీ సర్పంచ్ కూనపరెడ్డి విజయ రంగారావు కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మకు వినతి పత్రం అందించారు. సోమవారం భీమవరం లోని మంత్రి నివాసంలో కలిసి మురుగు కాలవ గట్టు ఆక్రమణలకు గురికావడంతో సుమారు నాలుగు వేల ఎకరాలకు సాగునీరు అందక పంటలు పండటం లేదని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. గతంలో ఎంతమందికి ఈ విషయంపై వివరించిన పట్టించుకోలేదని ఆక్రమణలు తొలగించి రైతులకు న్యాయం చేయాలని రంగారావు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## 11న కౌలు రైతుల సమస్యలపై ఛలో మంగళగిరి

**– అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20వేలు అందించాలి**



**ఏలూరు,మేజర్ న్యూస్:** కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 11న జరుగుతున్న చలో మంగళగిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ కోరారు. సోమవారం ఏలూరు అన్నే భవనంలో కౌలు రైతుల చలో మంగళగిరి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ మాట్లాడుతూ కౌలు రైతుల సమస్యలు పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. 2019 కౌలు చట్టం రద్దుచేసి కొత్త చట్టం తీసుకువస్తామని ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేరలేదన్నారు. కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేసి అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20వేలు అందించాలని డిమాండ్ చేశారు. ఈనెల 11వ తేదీ ఉదయం 10 గంటలకు మంగళగిరి ఎన్నారై ఆసుపత్రి నుండి ర్యాలీ ఉంటుందన్నారు.

# యోగాంధ్రలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొనడం ఆనందదాయకం

## ఆరోగ్య ప్రయోజనాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి





**ఏలూరు,మేజర్న్యూస్:** జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున భాగస్వాములు కావడం ఎంతో ఆనందదాయకమని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు.11అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర (మే 21 నుండి జూన్ 21వరకు) అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏలూరు సి ఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ నుంచి ఇండోర్ స్టేడియం వరకు నిర్వహించిన భారీ ర్యాలీ లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), జాయింట్ కలెక్టర్ పి .ధాత్రిరెడ్డి,నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబులతో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి పాల్గొన్నారు.ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు అందించే యోగాభ్యాసనను ప్రతీ ఒక్కరూ తమ జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. ఈ నెల 21వ తేదీ అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగాయోగాంధ్ర కార్యక్రమం లో భాగంగా మే, 21వ తేదీ నుండి జూన్, 21వ తేదీ వరకు నెలరోజులపాటు జిల్లాలోని గ్రామ, మండల, పట్టణ,నగర ప్రాంతాలలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొంటున్నారని,ఇదే స్ఫూర్తితో ప్రజలు యోగాంధ్ర కార్యక్రమం తరవాత కూడా యోగా భ్యాసనను ప్రతీ రోజు చేయాలన్నారు.జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటాపద్మశ్రీ మాట్లాడుతూ యోగా ద్వారాఎన్నో శారీరక,మానసిక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని, ప్రతీఒక్కరూయోగాభ్యాసన చేయాలన్నారు. శాసనసభ్యులుబడేటి రాధా కృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు రాష్ట్రంలోని 2 కోట్ల మందికి పైగాప్రజలు యోగాభ్యాసన కార్యక్రమంలో పాల్గొంటున్నార న్నారు. అనంతరం ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన యోగ ఆసనాల కార్యక్రమంలో కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), మేయర్ నూర్జహాన్ పెదబాబు, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.తొలుతయోగగురువు ధర్మారావు యోగ విశిష్టతను వివరిస్తూ వివిధ ఆసనాలను వేసేపద్ధతినినేర్పుతూ ఆఆసనాల ప్రాముఖ్యతను సవివరంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏయంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,కార్పొరేషన్ కో ఆప్షన్ మెంబర్ ఎస్ యం ఆర్ పెదబాబు, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ భానుప్రతాప్, పలువురు కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, మహిళలు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# మహిళ యోగ క్షేమాలు తెలుసుకున్న వైసీపీ నేతలు

**యలమంచిలి,మేజర్న్యూస్:** మండలంలోని చించినాడ గ్రామానికి చెందిన ఓ మహిళ సోమవారం తీవ్ర అస్వస్థతకు గురై పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.అయితే విషయం తెలుసుకున్న వైసీపీనియోజకవర్గ ఇంచార్జిగుడాలశ్రీహరి గోపాలరావు (గోపీ ) వెంటనే నాయకులతో కలిసి హుటా హుటిన ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆ మహిళ యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన వైద్యంకోసం భీమవరం తరలించారు.ఈకార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ, వైసీపీ యలమంచిలి మండల అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ బాబు,పట్టణ అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్, చెన్ను విజయ్ ఉండ్రాజ వరపు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.



# యోగాభ్యాసంతో మానసిక వికాసం,ఆరోగ్యం






## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం,మేజర్ న్యూస్ :** యోగాంధ్ర – 2025లో భాగంగా పర్యాటక ప్రాంతంలో యోగాపేరిట సోమవారం భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతి వనం నందు ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ క్రీడాకారిణి మరియు యోగ మాస్టర్ ట్రైనర్ బి.శిరీష యోగా విశిష్టతను వివరిస్తూ చెప్పిన యోగాసనాలు అభ్యసన కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్ర సాకారం దిశగా వడివడిగా అడుగులేస్తూ ఆరోగ్య భద్రతకు చర్యలు తీసుకుంటోందన్నారు. భారతీయ వారసత్వ సంపద అయిన యోగ విశిష్టత ను గుర్తించి ఐక్యరాజ్య సమితి 2014 జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవంగా ప్రకటించగా అప్పటి నుండిఅంతర్జాతీయ యోగ దినోత్సవాలను జరుపుకున్నామన్నారు. ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైజాగ్లో జరిగే యోగ కార్యక్రమంలో ప్రధాన మంత్రి పాల్గొననున్న నేపథ్యంలో ఆరోజున రాష్ట్ర వ్యాప్తంగా 2కోట్లమంది ప్రజలు భాగస్వాములు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. ఈ నెల 16వ తేదీన పేరుపాలెం బీచ్లో ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. 19వ తేదీన భీమవరం పట్టణం నందు సుమారు ఐదు వేల మంది స్పోర్ట్స్ పర్సన్స్, అథ్లెటిక్స్ తో ప్రత్యేక యోగ కార్యక్రమాన్ని జరుపుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి మునిసిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, ఏఎస్ఆర్ సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ హరి శ్రీనివాస్, యోగ సాధకులు యు.వెంకటేశ్వరరాజు,పి.భవాని, పి.రోహిణి, ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్యకార సహాయ సంఘాల అభివృద్ధిపై సమీక్ష



**నరసాపురం,మేజర్న్యూస్ :** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం మత్స్య సహాయ సంఘాల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ నాయకర్ , తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు జిల్లా సహాయ సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు,మత్స్యకార సహాయ సంఘాల అప్క అప్ చైర్మన్కొల్లుపెద్దిరాజు,కొప్పాడ రవీంద్రనాథ్, ఠాగూర్వాతాడి ఉమా, వాతాడి కనకరాజు, వైదాని నాగేశ్వర రావు వాతాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో, మత్స్యకార సహాయ సంఘాల అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమం పై దృష్టి పెట్టి, ఈ రంగంలో ప్రగతి సాధించడానికి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వంతో కలిసి ఈ సహాయ సంఘాలను మరింత బలోపేతం చేయడం పై అవగాహన వ్యాప్తి చేస్తూ, అందరికీ సౌకర్యవంతమైన పరిష్కారాలను అందించేందుకు ప్రణాళిక రూపొందించారు.

# శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఏడు సోమవారాల వ్రతం

**పాలకొల్లు,మేజర్న్యూస్:** మొట్టమొదటిసారిగా ఏడు సోమవారములు 7 మారేడు దళములతో ప్రదక్షిణలు చేసి శ్రీ స్వామివారికి సమర్పించినట్లయితే.. కోరుకున్న కోర్కెలు తీర్చే విధముగా అర్చక స్వామి వారు, మరియు ధార్మిక సిబ్బంది వారు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రవేశపెట్టినందున సుమారు 1200 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉన్నారు. ఈ ప్రదక్షిణ కార్యక్రమములు ప్రతి సోమవారం నిరంతరము జరిగే విధముగా ఏర్పాటు చేసినట్లు కార్యనిర్వాహణాధికారి ముచ్చర్ల శ్రీనివాస్ తెలిపారు.

# మొక్కలు నాటిన అమరావతి అంబాసిడర్ అంబుల వైష్ణవి



**ముదినేపల్లి,మేజర్న్యూస్ :** స్థానిక విద్యాంజలి పబ్లిక్ స్కూల్లో, ఐటిఐ కాలేజీలో అమరావతి అంబాసిడర్ అంబుల వైష్ణవి ఐటిఐ కళాశాల, విద్యాంజలి పబ్లిక్ స్కూల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంబుల మనోజ్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ కూనపు రెడ్డి సత్యనారాయణ, విద్యాంజలి పాఠశాల ప్రిన్సిపల్ రాధిక, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని యువకుడు మృతి



**దెందులూరు,మేజర్ న్యూస్:** గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు పక్కనే మృతి చెంది పడి ఉన్నాడు. ఈ ఘటన దెందులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. దెందులూరు నుండి కొవ్వలి వైపు వెళ్లే మార్గంలో కెనాల్ వద్ద గుర్తుతెలియని (35) ఏళ్ల యువకుడు మృతి చెందిపడి ఉన్నాడు. గుర్తించిన స్థానికులు వెంటనే దెందులూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న దెందులూరు పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు.

# జిల్లా, నియోజకవర్గ అభివృద్ధి విజన్ ప్లాన్‌లు అమలు చేయాలి




– అధికారులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో అభివృద్ధి అవకాశాలను అందిపుచ్చుకుని, వృద్ధిరేటు లక్ష్యాల సాధన దిశగా జిల్లా మరియు నియోజకవర్గాల వారీగా అభివృద్ధి విజన్‌ప్లాన్‌లు అమలుకు అధికారులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అధికారులను కోరారు. అమరావతి నుండి సోమవారం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల విజన్ ప్లాన్‌లను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వర్చువల్ గా విడుదల చేశారు. అనంతరం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అధికారులతో మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లా,నియోజకవర్గ అభివృద్ధి విజన్ ప్లాన్ పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ వికసిత భారత్ స్పూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల స్వర్ణాంధ్ర-విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పనిచేయాలని, మొదటిసంవత్సరం 6ప్రధానరంగాలపైప్రత్యేకదృష్టిని కేంద్రీకరించాల న్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,సిపిఒ వాసుదేవరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


# జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ పక్కాగా అమలవ్వాలి

–జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



**ఏలూరు, మేజర్ న్యూస్** : జిల్లాలో గిరిజనులకు దార్తి ఆభజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ – 2025 పథకం పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో దార్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ – 2025 పథకం అమలుపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ఈ కార్యక్రమంపై గిరిజనులకు అవగాహన కలిగించేందుకు జూన్ 15 నుంచి 30 వరకు జిల్లాలో విస్తృత ప్రచార అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.జిల్లాలోని గిరిజనులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు,పిఎం కిసాన్, జన్‌ధన్ అకౌంట్లను సంబంధిత తహసీల్దార్లు, ఎంపిడిఓలు అందజేసేలా చూడాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమాలపై ఎప్పటికప్పుడూ సమీక్ష నిర్వహించుకొని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గిరిజనుల లబ్దిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికికృషి చేయాలన్నారు. సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సిపిఓ కార్యాలయంలో విజన్ డాక్యుమెంట్ జిల్లా యూనిట్ ఏర్పాటు భీమవరం




**భీమవరం, మేజర్ న్యూస్:**స్వర్ణాంధ్ర – 2047 విజన్ అమలుకు విజన్ డాక్యుమెంట్ యూనిట్లు ఏర్పాటు మరింత ఊతంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.సోమవారం సచివాలయం నుంచి రాష్ట్రంలోని 26 జిల్లాలు, 175 నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలు వర్చువల్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాప్రతినిధులు, అధికారులతో విజన్ అమలుపై చర్చించారు. భీమవరం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని వర్చువల్ గా తిలకించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ఏర్పాటుతో స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి శ్రీకారం చుట్టామని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలకు ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయం లేదని, ఇప్పుడు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటుతో ఆ లోటు తీరిందని అన్నారు. జిల్లా, నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలు పూర్తిస్థాయిలో పనిచేస్తాయని, ఒక్కో కార్యాలయ నిర్వహణకు రూ.10 లక్షలు అందిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. కార్యాలయం ఏర్పాటుతో పాటు 9 మందితో టీమ్ కూడా ఇస్తున్నామని, ఇక విజన్ అమలును తర్వాత స్థాయికి తీసుకువెళ్లాల్సింది మీరేనని ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, అధికారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి అన్నారు. ఎమ్మెల్యేలకు ఇది ఒకమంచి అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజల్ని భాగస్వాముల్ని చేయాల్సిందిగా సూచించారు. జిల్లా యూనిట్ కు జిల్లా ఇన్చార్జ్ మంత్రి చైర్మన్ గాను, పార్లమెంట్ సభ్యులు వైస్ చైర్మన్ గాను, జిల్లా కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా, సిపిఓ కన్వీనర్‌గా, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభ్యులుగా వ్యవహరిస్తారన్నారు. అలాగే నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్‌కు ఎమ్మెల్యే అధ్యక్షుడిగా ఉంటారు. నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ కార్యనిర్వహణ ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, మున్సిపాలిటీ, నగర పంచాయతీ చైర్మన్, ఆర్డీఓ,సబ్ కలెక్టర్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సభ్యులుగా ఉంటారు. నియోజకవర్గ కేంద్రానికి చెందిన ఎంపీడీవో కన్వీనర్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వికసిత్ భారత్ కు అనుగుణంగా, స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ సాధించేందుకు జిల్లా,అన్ని నియోజకవర్గాల్లో యూనిట్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఇది అన్ని రంగాల్లో ముందడుగు అని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ, మండల, సచివాలయ స్థాయి విజన్ డాక్యుమెంట్లు రూపొందించామని చెప్పారు. రానున్న ఈ ఐదేళ్లలో సాధించే అభివృద్ధితోపాటు, 2047 నాటికి సాధించాల్సిన అభివృద్ధిని కూడా ఈ డాక్యుమెంట్లో పొందుపరచడం జరిగిందని చెప్పారు. ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచడం, ఉద్యోగాలను ఇవ్వడం, మౌలిక వసతులను కల్పించడం, అభివృద్ధి తదితర అంశాలు ఈ యాక్షన్ ప్లాన్‌లో ఉన్నాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి విజనరీ ముఖ్యమంత్రిగా పేరుందని, ఆయన రూపొందించిన విజన్ ప్లాన్ భవిష్యత్తులో గొప్ప ఫలితాలను ఇస్తుందని చెప్పారు. ఏడాదిలోనే దీనికి పునాది పడిందని చెప్పారు. ప్రతీ నియోజకవర్గానికీ ఐదుగురు సభ్యుల బృందాన్ని కూడానియమించామన్నారు. అసమానతలను తొలగించేందుకు పి4 విధానం ఒక మార్గమని అన్నారు.

# జిల్లా స్థాయి షైనింగ్ స్టార్ అవార్డుకు భువన విద్యా శ్రీ ఎంపిక



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్** : ఏలూరు జిల్లాలో ప్రతిభ గల విద్యార్థులకు పురస్కారాలివ్వడానికి నిర్వహించిన "షైనింగ్ స్టార్ అవార్డుల ప్రదానోత్సవం"లో జీలుగుమిల్లి మండలం దర్భగూడెంలోని సెయింట్ పీటర్ అండ్ పౌల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని సిహెచ్. భువన విద్యా శ్రీ జిల్లా స్థాయిలో ఎంపికై విశిష్ట గౌరవాన్ని సొంతం చేసుకుంది. విద్యా రంగంలో ప్రతిభ చూపిన విద్యార్థుల్ని గుర్తించి ప్రోత్సహించేందుకు ఇచ్చే అవార్డును కలెక్టర్ వెట్రి సెల్వి, ఇన్చార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ చేతుల మీదగా విద్యార్థి భువన విద్య శ్రీ కు సర్టిఫికెట్, మెడల్ రూ.20వేలు నగదు బహుమతి అందజేశారు. ఈ పురస్కారం అందుకున్న సందర్భంలో భువన విద్యా శ్రీ ను స్కూల్ ప్రిన్సిపాల్ అమల కుమారి, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

# యోగాంధ్ర ర్యాలీలో ప్రభుత్వ అధికారులు,యోగా గురువులు




**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్** : ప్రభుత్వము, జిల్లాకలెక్టర్ ఆదేశాలను అనుసరించి ఈరోజు ఉదయం యోగాంధ్ర ర్యాలీని పురపాలక సంఘ కార్యాలయం వద్ద నుండి మొదలై ఎన్టీఆర్ జంక్షన్ మీదుగా పోలీస్ ఐలాండ్ వరకు ర్యాలీ నిర్వహించి పోలీస్ ఐలాండ్ వద్ద మానవ హారం నిర్వహించి యోగ ఉపయోగాలను యోగ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖులు యోగా గురువులు ఉన్నతాధికారులు యోగా ప్రాముఖ్యతను, ఆరోగ్యానికి ఏ విధంగా యోగ ఉపకరిస్తుందో తెలియజేశారు. ఈ ర్యాలీ నందు మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, మున్సిపల్ ఇంజనీర్, మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్, మేనేజర్, ఆఫీస్ సిబ్బంది, సచివాలయ సెక్రటరీలు, యోగా ట్రైనర్స్, మెప్మా సిబ్బంది,ఆర్పిలు ఈ ర్యాలీ నందు పాల్గొని ఉన్నారు. పలువురు యోగా గురువులు కరిబండి రామకృష్ణ, బడుగు చంద్రశేఖర్ వారి శిష్య బృందం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి 'నాదెండ్ల'

– స్వయంగా వడ్డించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



**ఏలూరు,మేజర్ న్యూస్:** షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ భోజనం చేసి వారిలో ఆనందాన్ని నింపారు. వట్లూరు సర్. సిఆర్. రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి,ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి భోజనం చేయడం విద్యార్థుల్లో ఎంతో ఆనందం, ఉత్సాహం కనబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి విద్యార్థినీ,విద్యార్థులకు స్వయంగా వంటకాలు వడ్డించడం విశేషం. కార్యక్రమంలో విజయవాడ ఆర్.టి.సి. రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, డిఇఓ ఎం. వెంకట లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.